
# ప్రజా నాయకుడికి కన్నీటి వీడ్కోలు


- అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు
- నిరంతర కమ్యూనిస్టు శ్రామికుడు కామ్రేడ్ అయోధ్య
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు












**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 07**
రోడ్డు ప్రమాదంలో మరణించిన కామ్రేడ్ అయోధ్య నిరంతరం కమ్యూనిస్టు శ్రామికుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ కేంద్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం మణుగూరు మండలం, రామానుజవరం గ్రామంలో అయోధ్య సంతాప సభ బాడిషా సతీష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అయోధ్య రెండు నెలలుగా ఆరోగ్యం దెబ్బతిన్నదని తెలిపారు. వరుస విషాద ఘటనలను రాష్ట్ర పార్టీ ఎదుర్కొంటుందని అన్నారు పినపాక నియోజకవర్గం లో బలమైన నాయకుడు అయోధ్య మరణించడం పార్టీకి తీరని లోటు అన్నారు ఎర్రజెండా ఉండాలి దాన్ని మోషే నాయకుడు ఉండాలని అన్నారు అప్పుడే ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు బిటిపిఎస్ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు, ప్యాకేజీ పెంచడంలో నిరంతరం శ్రమించాడని తెలిపారు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ జెన్కో అధికారులను నిరంతరం కలిసి ప్రజల పక్షాన పోరాటాలు చేశాడని తెలిపారు జిల్లా కేంద్రానికి గాని, రాష్ట్ర కేంద్రానికి గాని వచ్చిన సందర్భంలో అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషి చేసేవాడని అన్నారు. పార్టీ నిర్మాణంలో నిర్మొహమాటంగా మాట్లాడే మనసత్వం కలిగి ఉన్న అయోధ్య గొప్ప నాయకుడు అన్నారు పార్టీ అంతర్గత సమస్యలు కూడా పరిష్కరించడంలో పెద్దరిక వహించే వాడు అని తెలిపారు. పోరాటం ఆయుధంగా అనేక సమస్యలు పరిష్కరించే వాడని అన్నారు అయోధ్య పై కాల్పులు కూడా జరిగాయన్నారు. అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నాడని తెలిపారు. ఎంతో పోరాటపటిమ కలిగిన నాయకుడని కొనియాడారు. బూర్గంపాడు నియోజకవర్గంలో ఉకే అబ్బయ్య, కుంజా బిక్షం, పాయ వెంకటేశ్వర్లు లను గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. భద్రాచలం ఎంపీ సోడే రామయ్య ను గెలిపించడంలో పాకలపాటి వెంకటేశ్వర్లు తర్వాత అయోధ్య అగ్ర భాగాన నిలబడ్డారని చెప్పారు. ప్రజల పక్షాన పని చేశాడని మచ్చలేని వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రాంతంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అయోధ్య స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. అయోధ్య లేని లోటును తీరుస్తామని అన్నారు. కమ్యూనిస్టుల జీవితం ప్రజలకే అంకితం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

కమ్యూనిస్టుల జీవితం ప్రజలకే అంకితం అన్నారు. శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు అయోధ్య పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సంతాప సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు అనేక పోరాటాలు నిర్బంధాలు ఎదుర్కొని ప్రజలందరితో మమేకమై మరణించడం కమ్యూనిస్టులు గొప్పతనం అన్నారు. అయోధ్య భౌతికంగా మరణించిన ప్రజలలో ఆయన ఆశయం జీవించి ఉంటుందన్నారు. ఎర్రజెండా బలంగా ఉండాలని ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఐక్య పోరాటాలకు నాయకత్వం వహించిన అయోధ్య మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రస్తుత సమాజంలో కులాలు, మతాల మధ్య ప్రజలను విభజిస్తూ ఉన్న ఈ తరుణంలో ఆయన లేని లోటు పూడ్చలేనిది అన్నారు. వర్గ పోరాటాలు ప్రజా సమస్యలు తమ లక్ష్యంగా కమ్యూనిస్టు నాయకుడిగా ఎన్నో పోరాటాలకు ఆజ్యం పోశారని తెలిపారు. వామపక్ష శ్రేణులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. అయోధ్య మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాప సానుభూతి వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. అయోధ్య అంతిమయాత్రలో సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, కుంజా రాజు, పల్లపు నాగేశ్వరరావు, అఖిల్ సమ్మయ్య తదితరులు చివరి వరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు

**- అయోధ్య అందరివాడు**

**- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

పినపాక నియోజకవర్గం లో బలమైన కమ్యూనిస్టు నాయకుడు బొల్లోజు అయోధ్య చారి అందరివాడని భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు అన్నారు. పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని పోతారని తెలిపారు. అందరికి తెలిసిన వ్యక్తిని కొనియాడారు ప్రజల కోసం పేదల కోసం కార్మికుల కోసం పోరాటాలు చేసిన వ్యక్తి అయోధ్య అని అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ఆదివాసులకు అండగా ఉన్నాడని అన్నారు. పేదల పక్షాన పోరాటం నిర్వహించాడని తెలిపారు. ఆయన లేని లోటు విషాదకరమైన బాధ అని తెలిపారు. తరచు మా ఇంటికి వచ్చేవారని ఆయనతో ఉన్న అనుబంధాన్ని తెలిపాడు.

**- పేదలకు అన్యాయం జరిగితే సహించేవాడు కాదు -**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

అయోధ్య పేదలకు అన్యాయం జరిగితే సహించేవాడు కాదని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. రామనుజవరం కేంద్రంగా అనేక పోరాటాలు నిర్వహించాడని తెలిపారు. చిన్న వయసు నుండి భూ పోరాటం నిర్వహించడం తెలిపారు పేదల, ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహించడం తెలిపారు. మహనీయుల త్యాగాలను పునికి పుచ్చుకొని పని చేశారని తెలిపారు. కమ్యూనిస్టు నాయకులు పాకలపాటి వెంకటేశ్వరరావు, పువ్వాడ నాగేశ్వరరావుల తో సన్నితంగా ఉండి ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విశేషమైన కృషి చేశారన్నారు. 2018, 19 ఎన్నికలలో నా గెలుపునకు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన చనిపోవడం దురదృష్టకరమన్నారు వారి స్ఫూర్తితో చివరి వరకు తుది శ్వాస వరకు ప్రజల పక్షాన పోరాటం నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అయోధ్య కడసారి చూసేందుకు చిక్కుడు గుంట దమ్మక్కపేట సాంబాయి గూడెం పగిడేరు మరియు మణుగూరు అశ్వాపురం పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రజా నాయకుడికి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ఏఐటియుసి జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ వాసిరెడ్డి చలపతిరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకులు మధుసూదన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.